# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

బుధవారం 14-05-2025 పేజీలు : 7




# వరద నష్టం పనులపై టెండర్ కాల్ చేయండి

## త్వరితగతిన పనులు పూర్తి చేయాలి

- రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- మరిపెడలో కాసేపు సేదతీరిన ఉపముఖ్యమంత్రి
- ఘన స్వాగతం పలికిన విప్ రాంచంద్రునాయక్

**మరిపెడ,మే13(ప్రజాజ్యోతి):** గతేడాది వచ్చిన వరదల్లో ధ్వంసమైన వాటికి సంబంధించిన మరమ్మతు పనులకు టెండర్లు కాల్ చేయాలని, త్వరితగతిన పనులు పూర్తి అయ్యేలా చూడాలని రాష్ట్ర డిప్యూటీ సీఎం,ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సూచించారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరైయ్యేందుకు వెళ్తూ 'భట్టి' మరిపెడ మండలంలోని అతిథిగృహంలో కాసేపు సేదతీరారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా.జాటోతు రాంచంద్రునాయక్ డిప్యూటీ సీఎంను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం నియోజకవర్గంలో గతేడాది వరద భీభత్సం వల్ల కలిగిన నష్టాన్ని విప్ రాంచంద్రునాయక్ వివరించగా ఆయన సానుకూలంగా స్పందించారు.

మిగతా 2లో...

## హనుమాన్ ఆశీస్సులతో ప్రజలందరూ

# సుఖసంతోషాలతో జీవించాలి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి,మే 13:**

శ్రీరామ భక్తుడు హనుమాన్ ఆశీస్సులతో ప్రజలందరూ అష్ట ఐశ్వర్యాలు, సుఖ సంతోషాలతో జీవించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆకాంక్షించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కారల్ మార్క్స్ కాలనీ 25 వ వార్డులో ఎర్రం అనూష- సతీష్ కుమార్ 21 సంవత్సరాల హనుమాన్ దీక్ష విజయవంతం సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజ,బిక్ష కార్యక్రమంలో వేద పండితులు శ్రీ గోవర్ధన వెంకటాచార్యులు పూజలు నిర్వహించారు.

5





## ఫామాయిల్ సాగుతో

# లక్షల్లో ఆదాయం

- ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహం
- నెలకు లక్షల్లో ఆదాయం
- ఐదు ఎకరాల్లో ఫామ్ ఆయిల్ సాగు
- మిగతా పంటల కంటే ఈ పంటే బాగుందన్న రైతు యాకన్న

**కోడకండ్ల రూరల్, మే 13 (ప్రజాజ్యోతి):**


మనం ఏదైనా కొత్త పంట వేసేటప్పుడు ఇది లాభదాయకమేనా అనే డౌట్ వేధిస్తూ ఉంటుంది. ఎందుకొచ్చిన రిస్క్.. అని మళ్లీ పాత పంటల వైపే చూస్తాం. ఇప్పుడు తెలంగాణలో రైతుల పరిస్థితి ఇలాగే ఉంది. ప్రభుత్వమేమో.. సంప్రదాయ పంటల బదులు ఆయిల్ పామ్ పంటలు వెయ్యమంటోంది. కానీ రైతులకు ఇంట్రస్ట్ రావట్లేదు. ఆ పంట వేస్తే, ప్రయోజనం ఉంటుందో ఉండదో అని డౌట్ పడుతుంటారు రైతులు.కానీ ఆయిల్ పామ్ తోట వేస్తే లక్షల్లో ఆదాయం వస్తుందని చాలా మంది రైతులకు తెలీదు. కానీ మన ఇండియా ప్రతి సంవత్సరం మలేషియా, ఇండోనేషియా నుంచి 70% దాకా పామాయిల్ ని దిగుమతి చేసుకుంటుందంటే ఈ ఫామైల్ కి ఎంత డిమాండ్ ఉందో అర్థం చేసుకోవచ్చు.

మిగతా 2లో...

### పాకాల యేటిపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి ఉపముఖ్యమంత్రితో

# మాట్లాడి నిదులు మంజూరు చేయిస్తా

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**గార్ల,మే 13(ప్రజా జ్యోతి):** మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం రాంపురం పాకాల యేటి పై హై లెవల్ బ్రిడ్జి నిర్మించాలని సిపిఐ గార్ల మండల సమితి ఆధ్వర్యంలో మూడు రోజుల పాకాల యేటి వద్ద నిరాహార దీక్ష నిర్వహించడం జరిగింది. ఈ రోజు మూడవ రోజు నిరాహార దీక్ష శిబిరాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సందర్శించి దీక్ష విరమింప చేశారు. ఈ సందర్భంగా దీక్ష శిబిరాన్ని ఉద్దేశించి కొత్తగూడెం ఎమ్మెల్యే సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ దశాబ్ది కాలంగా అనేక ఉద్యమాలు నిర్విహించారు.

మిగతా 5లో...

## "ఎరుకలబాష"..ను గ్రామ పంచాయతీలో తీర్మానించి ఆమోదించిన ఎరుకల సంఘం..!

**-గ్రామ ప్రజలను అభినందించిన ధరవాత్ సాంబనాయక్**



**సంగెం,మే13(ప్రజాజ్యోతి):** మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ ఆవరణంలో ఎరుకల బాషను అన్ని గ్రామాలకు చెందిన ప్రజలు పదాలను తీర్మానం చేసి ఆమోదించారు.అనంతరం వివిధ గ్రామ ప్రజలను లంబాడి బాష లిపి వైటర్ ధరవాత్ సాంబ నాయక్ అభినందించారు.ఈ సందర్భంగా సాంబనాయక్ మాట్లాడుతూ..ఎరుకల బాషను ప్రపంచ వ్యాప్తంగా భారతదేశంలోని రాష్ట్రాలలోని వివిధ గ్రామపంచాయితీలలో బాషను తీర్మానము చేసి ఆమోదించాలని సాంబనాయక్ కోరారు.ఈ కార్యక్రమంలోకోలనపాకబిక్షపతి,పులిచేరివళి,నాగరాజు,రాయపురంసమ్మయ్య,రమేష్,రాయపురం మల్లయ్య,అనిల్,రాజు,తదితరులు పాల్గొన్నారు.

## కాజీపేట రైల్వే జిఆర్పి సీఐ ను కలిసిన రైల్వే మజ్దూర్ యూనియన్ యూత్ ప్రెసిడెంట్



**హనుమకొండ, మే 13 (ప్రజాజ్యోతి):** కాజీపేట్ రైల్వే జిఆర్పి సీఐగా నూతన బాధ్యతలు స్వీకరించిన వద్దే నరేష్ కుమార్ ను కాజీపేట్ రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు మంగళవారం నాడు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయన కు పూల బొకే ఇచ్చి శాలువాలతో సన్మానించడం జరిగింది. జిఆర్పి సిఐగా నూతన బాధ్యతలు స్వీకరించిన వద్దే నరేష్ కుమార్ మాట్లాడుతూ ఎల్లవేళలా అందరికీ అందుబాటులో ఉంటానని వారికీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాజీపేట్ రైల్వే మజ్దూర్ యూనియన్ యూత్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్, కాజీపేట టెక్నికల్ బ్రాంచ్ సెక్రటరీ ఆర్ సమ్మయ్య, ఇంజనీరింగ్ బ్రాంచ్ సెక్రటరీ రాజేందర్, ప్రవీణ్ జడల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పాలిసెట్ పరీక్ష



**భీమదేవరపల్లి మే 13 ప్రజా జ్యోతి...** పాలిసెట్ – 2025 పరీక్ష వరంగల్ జిల్లాలో ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ తెలిపారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ 13 మే 2025న నిర్వహించిన పాలిసెట్ – 2025 పరీక్ష వరంగల్ జిల్లాలో శాంతియుత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా విజయవంతంగా ముగిసింది. జిల్లాలోని మొత్తం 12 పరీక్ష కేంద్రాల్లో ఈ పరీక్ష జరిగింది. మొత్తం 6424 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, వారిలో 5941మంది హాజరయ్యారు. అబ్బాయిలలో 3476 మంది దరఖాస్తు చేసుకుని 3218 మంది హాజరుకాగా, అమ్మాయిల్లో 2948 మంది దరఖాస్తు చేసుకుని 2723 మంది హాజరయ్యారు. మొత్తం హాజరు శాతం 92.48 గా నమోదైంది.ఈ పరీక్షను పర్యవేక్షించేందుకు రాష్ట్ర సాంకేతిక విద్యా మండలి తరఫున గుగులోతు రాములు ప్రత్యేక పర్యవేక్షకుడిగా నియమితులయ్యారు. హన్మకొండ జిల్లాలో పరీక్షల నిర్వహణను సమర్థవంతంగా నిర్వహించేందుకు బి. మనోజ్ కుమార్ ఎంఈఓ కాజీపేట), స్పెషల్ స్క్వాడ్ సభ్యురాలిగా సంగీత తదితరుల పర్యవేక్షణలో విజయవంతంగా ముగిసింది. ఇట్టి పరీక్షకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## కూరగాయల మార్కెట్ పర్యవేక్షించిన ఎమ్మెల్యే





**నర్సంపేట, ప్రజాజ్యోతి:** నర్సంపేట పట్టణంలోని కూరగాయల మార్కెట్ నిరుపయోగంగా ఉండడంతో మున్సిపాలిటీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి పర్యవేక్షించడంజరిగింది.అనంతరం శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ కోట్లాది రూపాయలు వెచ్చించి గత ఐదు సంవత్సరాలుగా నిరుద్యోగంగా ఉంచారని,తక్షణమే వినియోగంలో తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించడం జరిగింది.ఈ వర్షాకాలం సీజన్లోపు మట్టిలో బురుదలో నేల పైన పెట్టడానికి వీలు లేదని రోడ్డుపై విచ్చలవిడిగా కూరగాయల అమ్మకుండా ప్రజల సౌకర్యార్థం ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని మరమ్మత్తు పనులను చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏఈ,డిఈ,ఇంజనీర్లు కూరగాయల వ్యాపారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పామాయిల్ సాగుతో లక్షల్లో ఆదాయం

**- ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహం - నెలకు లక్షల్లో ఆదాయం**

**- ఐదు ఎకరాల్లో ఫామ్ ఆయిల్ సాగు - మిగతా పంటల కంటే ఈ పంటే బాగుందన్న రైతు యాకన్న**



**కొడకండ్ల రూరల్, మే 13 (ప్రజాజ్యోతి):** మనం ఏదైనా కొత్త పంట వేసేటప్పుడు ఇది లాభదాయకమేనా అనే డౌట్ వేధిస్తూ ఉంటుంది. ఎందుకొచ్చిన రిస్క్.. అని మళ్లీ పాత పంటల వైపే చూస్తాం. ఇప్పుడు తెలంగాణలో రైతుల పరిస్థితి ఇలాగే ఉంది. ప్రభుత్వమేమో.. సంప్రదాయ పంటల బదులు ఆయిల్ పామ్ పంటలు వెయ్యమంటోంది. కానీ రైతులకు ఇంట్రస్ట్ రావట్లేదు. ఆ పంట వేస్తే, ప్రయోజనం ఉంటుందో ఉండదో అని డౌట్ పడుతుంటారు రైతులు.కానీ ఆయిల్ పామ్ తోట వేస్తే లక్షల్లో ఆదాయం వస్తుందని చాలా మంది రైతులకు తెలీదు. కానీ మన ఇండియా ప్రతి సంవత్సరం మలేషియా, ఇండోనేషియా నుంచి 70% దాకా పామాయిల్ ని దిగుమతి చేసుకుంటుందంటే ఈ ఫామైల్ కి ఎంత డిమాండ్ ఉందో అర్థం చేసుకోవచ్చు.గత ప్రభుత్వం రైతులకు మంచి ఆదాయం గల పంట చూపించాలన్న ఉద్దేశ్యంతో తెలంగాణ రైతులకు పామాయిల్ మీద అవగాహన కల్పించి ప్రోత్సాహం చేశారు.కానీ ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం గట్టి పట్టుపట్టింది.ఇదే విధంగా జనగామ జిల్లా కొడకండ్ల మండలం బోడోనికుంట తండా గ్రామ సమీపంలో ఉన్న అమర్సింగ్ తండా సమీపంలో యాకన్న అనే రైతు తనకున్న 5 ఎకరాల భూమి లో 3 ఎకరాలు అయిల్ ఫామ్ సాగు చేస్తున్నారు.పామాయిల్ పెట్టడానికి గల కారణాలు ఏంటని రైతు యాకన్న ను అడిగితే ..గతంలో అనేక పంటలు సాగు చేశాను కానీ ఆశించినంతగా ఆదాయం రాకపోయేది. మూడు,ఐదు రూ " వడ్డీతో అప్పోసప్పో తెచ్చి పంట వేస్తే 6 నెలల పాటు వెట్టి చాకిరీ చేసి న తర్వాత పంట చేతికొస్తే అది అమ్మిన పెద్దగా ఆదాయం వచ్చేది కాదని అప్పులోల్లకు కట్టలేక ,పెట్టిన పెట్టుబడులు రాక చాలా నష్టపోయామని అన్నారు.ఈ తరుణంలోనే పామాయిల్ గురించి తెలిసిన వాళ్ళు చెప్తే విన్నాను.కానీ మొదట్లో పెద్దగా ఇంట్రస్ట్ వచ్చేది కాదు పామాయిల్ మన ప్రాంతంలో ఎక్కడ సాగు అవుతుందిలే అని లైట్ తీసుకున్నాను కానీ మా మండలంలోని కొన్ని చోట్ల పామాయిల్ తోటను చూసాను ఒకటికి రెండు సార్లు చూసాకా నాకు కూడా పామాయిల్ గురించి తెలుసుకోవాలని అనిపించింది.అందుకే పామాయిల్ సాగు చేస్తున్న తెలిసిన కొందరి వ్యక్తుల దగ్గరికి వెళ్లి దాని గురించి పూర్తిగా లోతుగా తెలుసుకున్నానని ఆయన అన్నారు. ఆ తర్వాత ఈ దేదో బాగుందని చెప్పి తక్కువ పెట్టుబడి ఎక్కువ ఆదాయం వస్తుందని తెలియడంతో పామాయిల్ పెట్టాలన్న ఆలోచన వచ్చిందని చెప్పారు.పామాయిల్ చెట్ల కోసం సంబంధిత అధికారులను కలిశానని అన్నారు.నాకున్న 5 ఎకరాల్లో 3 ఎకరాలు ల్లో అయిల్ ఫామ్ సాగు చేస్తున్నానని ఈ అయిల్ చెట్లు నాటి రెండు సంవత్సరాలపైనే అవుతుందని అన్నారు. ఆయిల్ ఫామ్ సాగు చేస్తే ఎకరానికి రూ. లక్షన్నర నుంచి ఒక లక్ష దాకా ఆదాయం వస్తుందని మద్దతు ధర కూడా బాగానే ఉందని అన్నారు. ఆయిల్ ఫామ్ తోట సాగును ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ఒకటన్ను ఫామ్ ఆయిల్ కి మద్దతు ధరను రూపాయలు పదివేలుగా నిర్వహించింది అయితే ప్రస్తుతం మార్కెట్ రేట్ టన్నులకు రూపాయలు 20,000గా ఉందని అధికారులు అంటున్నారు ఒక ఎకరానికి కనీసం 50 మొక్కలు నాటుకోవచ్చని 35 ఏళ్ల పాటు మొక్కలు ఉంటాయని 30 ఏళ్ల పాటు దిగుబడి వస్తుందని రైతు అంటున్నాడు. ఒక ఎకరం నుంచి నెలకు కనీసం ఒక టన్ను దిగుబడి కచ్చితంగా వస్తుందని.. అంటే నెలకు ఒక ఎకరం నుంచి రూ. 10వేల దాకా రాబడి వస్తుందనుకోవచ్చు.అలా ఒక రైతు 5 ఎకరాల్లో పంట వేస్తే ప్రతినెల రూ. 50వేలు పొందొచ్చని రైతు యాకన్న చెప్పుకొచ్చారు. ప్రభుత్వం పామాయిల్ సాగును ప్రోత్సహిస్తుంది కాబట్టి ప్రభుత్వం నుంచి సబ్సిడీ వస్తుందని అన్నారు. సబ్సిడీ లో ఒక మొక్కకు 20 రూపాయలు చొప్పున 180 చెట్లను 3 ఎకరాలలో నాటడడం జరిగిందనీ అన్నారు.ప్రతి 15 నుంచి 20 రోజుల మధ్యలో ఆ చెట్లకు పిచికారి చెయ్యాలని అన్నారు. తోట మైంటెనెన్స్ కు ప్రభుత్వం నుంచి ఎకరానికి 4000 చొప్పున ఖర్చులకు డబ్బులు ఇస్తుందని తెలిపారు.నేను తెచ్చిన మొక్కలు మంచిగా పెరుగుతూ ఉండడంతో మరో 2 ఎకరాలు పామాయిల్ చెట్లను నాటుతున్నమని అన్నారు.ఈ తోట సాగుకు పెద్దగా ఇబ్బంది ఉండదని కొద్దిగా టైం కేటాయిస్తే మంచి లాభాలు పొందచ్చని సూచించారు. ప్రభుత్వమే ప్రోత్సహిస్తుంది కాబట్టి ఇది రైతులకు లాభదాయకంగానే ఉంటుందని నమ్మకంతో తోట సాగుకు చేస్తున్నానని అన్నారు. ఫామ్ ఆయిల్ తోటను సాగు చేయాలనుకునే రైతులు రెండు ఎకరాల కంటే ఎక్కువ భూమి కలిగి ఉండాలని అలా ఎవరైతే ఉన్నారో వారు ఈ సాగు ద్వారా తక్కువ పెట్టుబడి తో,ఎక్కువ లాభం పొందచ్చని రైతు యాకన్న అంటున్నారు.

# జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్ నర్సంపేటలో పర్యటన



**నర్సంపేట, ప్రజాజ్యోతి:**
జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ జాటోతు హుస్సేన్ నాయక్పర్యటనలో భాగంగా నర్సంపేట మెడికల్ కళాశాలను సందర్శించిన జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ జాటోతు హుస్సేన్ నాయక్ శాలువాతో సత్కరించి స్వాగతం పలికిన బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈరోజు నర్సంపేట నియోజకవర్గం లోని పర్యటనలో భాగంగా జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ నర్సంపేటలోని మెడికల్ కళాశాలను సందర్శించి మెడికల్ కళాశాలలోని మౌలిక సదుపాయాలను కళాశాల యజమాన్యం,విద్యార్థులను అడిగి తెలుసుకుని ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరడమైనది. అనంతరం మెడికల్ కళాశాలలోని అవుట్సోర్సింగ్ పోస్టుల్లో జరిగినా అవకతవకలను వెంటనే సూపర్డెంట్ ఒక నివేదికను సమర్పించాలని డిమాండ్ చేశారు జరిగింది. మెడికల్ కళాశాలలో అశుభ్రతతో నిండి ఉండగా దానిపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎస్టీ కమిషన్ మెంబర్ ఈ కార్యక్రమంలో. ఆయన వెంట రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు, కంటెస్టెంట్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు, సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్( చిన్న ), ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు ,జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీర శ్రీనివాస్, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్,అన్ని మండల అధ్యక్షులు,జిల్లానాయకులు,బిజెపి కార్యకర్తలు,అన్ని మోర్చా అధ్యక్షుడు ఆయన వెంట పాల్గొనడం జరిగింది.

# లేబర్ కోడ్స్ రద్దుకై దేశవ్యాప్త సమ్మె

**- మే 20న జరిగే సమ్మెలో పాల్గొనాలని కార్మిక సంఘాలకు పిలుపు**

**- సిపిఐ(ఎం)జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ**



**వెంకటాపురం,మే13 (ప్రజాజ్యోతి) :**
ములుగు జిల్లా వెంకటాపురం మండలం భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ (సిపిఎం) వెంకటాపురం మండల కమిటీ సమావేశం మంగళవారం కుమ్మరి శీను అధ్యక్షతన నిర్వహించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ హాజరైన మాట్లాడుతూ...దేశవ్యాప్తంగా ఈనెల 20న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు.నాలుగు లేబర్ కోడ్స్ లను రద్దుచేయాలని,కార్మికుల హక్కులను కాలరాస్తున్న బీజేపీ నియంత పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించాలని దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో సకల కార్మికులు భారత దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మెకు సన్నద్ధం అవుతున్నారని తెలిపారు.44 కార్మిక చట్టాలను రద్దు చేసి,నూతన కార్మిక కోడ్స్ పేరుతో నాలుగు కోడ్ లను తీసుకోవచ్చి ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న బీజేపీ ప్రభుత్వం,కార్మికులను టార్గెట్ చేస్తూ కార్పొరేట్ సంస్థలకు అనుకూల నిర్ణయాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. కార్మికులకు సమ్మె చేసే హక్కును,ప్రశ్నించే హక్కును,ఉద్యోగ భద్రత హక్కులను,జీతాలు పెంచుకునే హక్కులను,యూనియన్స్ పెట్టుకొనే హక్కులను అన్నివిధాలుగా కార్మికులకు తీవ్రంగా నష్ట పరిచే కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వం విధానాలను వ్యతిరేకించాలని జరుగుతున్న ఈ సమ్మె ను జయప్రదం చేయాలని అన్నారు.ప్రభుత్వ,ప్రైవేటు రంగంలో పనిచేస్తున్న కార్మికులను,ఉద్యోగస్తులను దోపిడీ చేస్తూ లాభాలు గడిస్తున్న కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తూన్న కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఐక్యంగా ఉద్యమించాలని ఆయన అన్నారు.కార్మికులు,ఉద్యోగస్తులు చాలీచాలని వేతనాలతో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నరని కార్మిక ఉద్యోగస్తుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన తెలిపారు.భారతదేశ అభివృద్ధిలో కార్మిక శ్రమ కీలకపాత్ర పోషిస్తుందని,కానీ పాలకవర్గ విధానాలవల్ల శ్రమకు తగ్గ ఫలితం లేకుండా పోయిందని ఆయన విమర్శించారు.శ్రమకు విలువలేకుండా చేస్తున్న బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు అమలు చేయకుండా ఆపాలనీ అన్నారు.కార్మిక వర్గ రక్షణ కోసం దేశవ్యాప్త కార్మిక సంఘాలు అన్ని ఒక్క తాటి పైకి వచ్చి పోరాటానికి సిద్ధం అవుతున్నాయని తెలిపారు.

కార్మిక హక్కుల రక్షణ కోసం,ప్రజా శ్రేయస్సు కోసం,ప్రజాస్వామ్య హక్కులను కాపాడటం కోసం,జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో ప్రతి ఒక్కరూ పాల్గొనేలా చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు,మండల కమిటీ సభ్యులు కుమ్మరి శీను,కట్ల నర్సింహచారి,చిట్టెం ఆదినారాయణ,కంతం సత్యం,తోట నాగేశ్వరరావు,జమ్మిడి బాబురావు తదితరులు పాల్గొన్నారు.ఎంపీడీవోకు సమ్మె నోటీస్ అందించిన పంచాయతీ కార్మికులుఈనెల 20 నుండి దేశవ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక సమ్మెలో పాల్గొంటామని వెంకటాపురం మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులు ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ కు సమ్మె నోటీసు అందించారు.

# సిబిల్ స్కోర్ లేకుండా రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేయాలి

**సోతుకు.ప్రవీణ్ కుమార్ సిపిఐ పట్టణ కార్యదర్శి.**



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, మే 13:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక రావి నారాయణ రెడ్డి భవన్ లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ నాయకుల సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సోతుకు ప్రవీణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాసం కింద రుణాలు ఇచ్చి స్వతగా వ్యాపారం, బిజినెస్ పెట్టుకోవడానికి 50 వేల నుండి నాలుగు లక్షల రూపాయల వరకు అవకాశం కల్పిస్తామని చెప్పి తీరా ఇప్పుడు సిబిల్ స్కోర్ ఉన్నవాళ్ళకు మాత్రమే రుణాలు ఇస్తామని చెప్పడం చాలా సిగ్గుచేటు అని అన్నారు.రోజు వారి కూలి పనులు చేసుకునే వారికీ సిబిల్ స్కోర్ ఈ విధంగా వుంటది అని ప్రశ్నించారు. వెంటనే ప్రభుత్వం సిబిల్ స్కోర్ నిబంధనను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాజీవ్ యువ వికాసం కోసం దరఖాస్తు చేసుకున్న వాళ్లందరికీ రుణాలు మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వం ఆరు గ్యారంటీ హామీలను అమలు చేయాలని లేనియెడల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాల నిర్వహిస్తామని ఈ సందర్భంగా ప్రవీణ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు క్యాతరాజు సతీష్,వేముల శ్రీకాంత్,యాకుబ్ పాషా,పీక రవికాంత్,మేడి శ్రీకాంత్,ఓంటేరు రాజేష్,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కరుణ పరపతి సంఘం బాధితులకు న్యాయం చేయాలి

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు**





**వరంగల్ సిటీ, మే13 (ప్రజాజ్యోతి):**
నగరంలోని కరీమాబాద్ లో ఇటీవల కరుణ పరపతి సంఘం నిర్వాహకుడు బోర్డ్ తిప్పేసాడు. 500 మంది సభ్యుల వద్ద వసూలు చేసిన కోట్ల రూపాయలతో పరారయ్యాడు. విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు పరపతి సంఘం బాధితులకు భరోసా అందించారు. వారం రోజుల క్రిందట కరుణ పరపతి సంఘం నిర్వాహకుడు తవటం వెంకటయ్య అనే వ్యక్తి సంఘం పేరు చెప్పి 4 కోట్ల రూపాయలు కాజేసాడు. మంగళవారం బాధితులు స్థానిక మిల్స్ కాలనీ స్టేషన్ కు చేరుకొని న్యాయం చేయాలని కోరారు. విషయం తెలుసుకున్న ప్రదీప్ రావు మిల్స్ కాలనీ సీఐ వెంకటరత్నం కు వారి సమస్యను వివరించారు. చట్టపరంగా బాధితులకు న్యాయం చేయి జరిగే విధంగా చూడాలని కోరారు. ఇట్టి సమస్యను వరంగల్ పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి వారికి న్యాయం జరిగే వరకూ అండగా ఉంటానని బాధితులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కర్నే రవీందర్, మండల అధ్యక్షుడు బోరిగం నాగరాజు, జిల్లా కౌన్సిల్ నెంబర్ ఆకుతోట రాజు తదితరులు స్థానికులు పాల్గొన్నారు.

# హనుమాన్ ఆశీస్సులతో ప్రజలందరూసుఖసంతోషాలతో జీవించాలి

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.**

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి,మే 13:** శ్రీరామ భక్తుడు హనుమాన్ ఆశీస్సులతో ప్రజలందరూ అష్ట ఐశ్వర్యాలు, సుఖ సంతోషాలతో జీవించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆకాంక్షించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కారల్ మార్క్స్ కాలనీ 25 వ వార్డులో ఎర్రం అనూష- సతీష్ కుమార్ 21 సంవత్సరాల హనుమాన్ దీక్ష విజయవంతం సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజ,బిక్ష కార్యక్రమంలో వేద పండితులు శ్రీ గోవర్ధన వెంకటాచార్యులు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... ప్రజలు భక్తి భావాన్ని పెంపొందించుకోవడం ద్వారా మానవ విలువలు పెరుగుతాయని తెలిపారు. దీక్ష చేపట్టడం ద్వారా రుగ్మతలు తొలగడంతోపాటు ఎదుటివారికి సహకరించే మనస్తత్వం అలవాటు అవుతుందన్నారు. నియోజకవర్గ ప్రజల పై ఆంజనేయస్వామి ఆశీస్సులు ఉండాలని కోరారు. పూజా కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని కొనియాడారు.హనుమాన్ దీక్ష స్వాములకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కు అనూష-సతీష్ కుమార్ కుటుంబ సభ్యులు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్




అయిత ప్రకాష్ రెడ్డి, సంస్థాగత ఎన్నికల జిల్లా పరిశీలకులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, టిపిసిసి సభ్యులు చెల్లూరి మధు, ఆర్టిఏ మెంబర్ సుంకరి రామచంద్రయ్య, కాంగ్రెస్ నాయకులు ముత్యాల రాజయ్య, అప్పం కిషన్, అంబాల శ్రీనివాస్, యూత్ నాయకులు తోట రంజిత్, ఉడుత మహేందర్, లతోపాటు దీక్ష స్వాములు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

**పూజా కార్యక్రమానికి హాజరైన ప్రెస్ క్లబ్ సభ్యులు:**భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కారల్ మార్క్స్ కాలనీలోని 25వ వార్డులో ఎర్రం అనూష- సతీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ పూజా భిక్షా కార్యక్రమానికి జిల్లా కాకతీయ ప్రెస్ క్లబ్ సభ్యులు హాజరయ్యారు. తీర్థ ప్రసాదాలు తీసుకొని అనూష, సతీష్ కుమార్ కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సామంతుల శ్యామ్ ప్రసాద్, చెరుకు సుధాకర్, పావుశెట్టి శ్రీనివాస్, తడుక సుధాకర్, లక్ష్మారెడ్డి, తిక్క ప్రవీణ్, కడపాక రవి, శేఖర్ నాని, తోట శ్రీనివాస్, మోకిడి చిరంజీవి, చేని శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# పాకాల యేటి పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి ఉపముఖ్యమంత్రి తో మాట్లాడి నిదులు మంజూరు చేయిస్తా

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**గార్ల,మే 13(ప్రజా జ్యోతి):** మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం రాంపురం పాకాల యేటి పై హై లెవల్ బ్రిడ్జి నిర్మించాలని సిపిఐ గార్ల మండల సమితి ఆధ్వర్యంలో మూడు రోజుల పాకాల యేటి వద్ద నిరాహార దీక్ష నిర్వహించడం జరిగింది.ఈ రోజు మూడవ రోజు నిరాహార దీక్ష శిబిరాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సందర్శించి దీక్ష విరమింప చేశారు.ఈ సందర్భంగా దీక్ష శిబిరాన్ని ఉద్దేశించి కొత్తగూడెం ఎమ్మెల్యే సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ దశాబ్ది కాలంగా అనేక ఉద్యమాలు నిర్విహించారు.మీరు చేస్తున్న పోరాటంలో అర్దం ఉన్నది ఎందుకంటే దశాబ్ది కాలంగా మీరు చేసిన పోరాటాలకు అభినందిస్తున్నాను.గత మూడు రోజులగా నిద్రాహారాలు మానేసి సంఘటితంగా నిరాహార దీక్ష చేసినందుకు మీకు విప్లవ అభినందనలు తెలియజేస్తూ ఈ పాకాల యేటి పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం విశయం నా పై భారం వేయండి.రాష్ట్ర ప్రభుత్వం తో కొట్లాడి పాకాల యేటి పై హై లెవల్ బ్రిడ్జికి నిదులు మంజూరు చేయించి నిర్మాణం చేపిస్తానని కూనంనేని సాంబశివరావు అన్నారు. ఈ నెల 17 తేదీన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తో కలిసి జిల్లా మండల ముఖ్యనాయకత్వంతో ఉపముఖ్యమంత్రి బట్టీ విక్రమార్క గారితో భేటి అవ్వ నున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి తెలియజేశారు ఈ ప్రాంతంలో



పాకాల యేటి పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం కోసం సిపిఐ పార్టీ ప్రజల కోసం అనునిత్యం ఉద్యమిస్తుందని ప్రజలకు అండగా ఉంటుందని అన్నారు. ఈ మూడు రోజుల పాటు దీక్ష లో పాల్గొన్న నాయకత్వం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్,రాగం రమేష్,దార్ల నాగేష్,సింగు రమేష్,దూపాటి జనార్దన్,మాగం లోకేష్,ఇరుగు వెంకటేష్,పొన్నం వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు ఈ దీక్ష విరమణ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బి.అజయ్ సారథి,పెరుగు కుమార్,చింతకుంట్ల వెంకన్న,సాంబ లక్ష్మి,సారిక శ్రీనివాస్,వెలుగు శ్రావణ్,తండా సందీప్, నాదెండ్ల పద్మ,తండా సతీష్,మైమూద్,వీరవెల్లి రవి,కూరం భాగ్య,ఎర్రోజు పద్మ,ముడుసు రాని,మాలోత్ రవిందర్,గుండా సుధాకర్ రెడ్డి,గుగులోత్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# వెరిఫికేషన్ వేగంగా జరగాలి : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ జిల్లా ప్రతినిధి, మే 13 (ప్రజాజ్యోతి) :** ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువ వికాసం పథకం కు సంబందించిన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ మీద జిల్లా కలెక్టరు రిజ్వాన్ భాషా షేక్, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి కలెక్టరెట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హల్ నుండి అన్ని మండలాల స్పెషల్ అధికారులతో, మున్సిపల్ కమిషనర్లతో, హౌసింగ్ పీడీ, బీసీ, ఎస్సీ సంక్షేమ అధికారులు, ఎస్సీ కార్పొరేషన్, ఎల్ డి ఎమ్, అన్ని మండలాల ఎంపీడీవోలు, క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వెరిఫికేషన్ ప్రక్రియను చేస్తున్న అధికారులతో మంగళవారం కలెక్టర్ జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు ఇందిరమ్మ ఇళ్ల కి సంబందించిన లబ్ధిదారుల వెరిఫికేషన్ మండలాల వారీగా ఎంత మేరకు జరిగిందని క్షుణ్ణం గా వివరాలు అడిగారు. వెరిఫికేషన్ అయిన వాటిలో ఎన్ని దరఖాస్తులను ఆన్లైన్ లో నమోదు చేసారని అడిగి త్వరగా పూర్తి చేయాలనీ ఆదేశించారు.



రాజీవ్ యువ వికాసం పథకం కి సంబందించి కలెక్టర్ మాట్లాడుతూ బీసీ, ఎస్సి, మైనారిటీ, ట్రైబల్, ఎస్సి కార్పొరేషన్ ఈ డి అధికారులతో సిబిల్ స్కోర్ వెరిఫికేషన్ వివరాలని అడిగి తెలుసుకున్నారు. యూనిట్ ల వారీగా ఉన్న లక్ష్యం కి సంబందించి వచ్చిన దరఖాస్తు లలో ఎంత మంది సిబిల్ స్కోర్ చెక్ చేసారు ఇంకా ఎంత మందివి చేయాలి సిబిల్ స్కోర్ వెరిఫికేషన్ పూర్తి అయిన దరఖాస్తు లలో ఎంత మందిని అర్హులుగా గుర్తించ్చారో వెంటనే నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేసి అర్హులకి సంక్షేమ ఫలాలను అందించాలన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పేరుతో సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం

**పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన గ్రామస్తులు**

**వర్ధన్నపేట మే 13 (ప్రజా జ్యోతి):** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల విషయంలో అర్హుల పేర్లు లేకుండా అనరులకు ఇచ్చారని స్థానిక ఇందిరమ్మ కమిటీ సభ్యులను గల్లలు పట్టి ఎమ్మెల్యేలు నిలదీయాలని రెచ్చగొట్టే ప్రసంగం చేస్తూ వాట్సాప్ లో ప్రచారం చేస్తున్న వ్యక్తిపై దమ్మన్నపేట గ్రామస్తులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అర్హులకు పేర్లు లేవని కలెక్టర్కు ఫిర్యాదు ఇచ్చిన దాంట్లో తమకు ప్రమేయం లేకుండా తమ పేర్లు పెట్టారని దమ్మన్న పేట గ్రామానికి చెందిన. మెరుగు రమేష్, లింగరాజు, చొప్పరి ప్రభాకర్, గుబ్బ యాకయ్య ,అప్పిడి సోమిరెడ్డి ,పలువురు తెలిపారు.కలెక్టర్ కు ఫిర్యాదు లో తప్పుడు ప్రచారం దమ్మన్నపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అర్హులకు ఇవ్వడం లేదని జిల్లా కలెక్టర్ కు దమ్మన్నపేట మాజీ సర్పంచులు ఫిర్యాదు ఇచ్చారని ఫిర్యాదులో పేర్కొన్న పేర్లు తమ అనుమతి లేకుండా రాసి ఇచ్చారని ఫిర్యాదులో పేర్లు ఉన్న దమ్మన్నపేట గ్రామస్తులు మీడియా ముందు వాపోయారు. వాట్సప్ గ్రూపులలో గ్రామస్తుల ను రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడుతున్న వ్యక్తిపై వర్ధన్నపేట పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు దమ్మన్నపేట గ్రామస్తులు ఆరోపించారు.కలెక్టర్ ఫిర్యాదు ఇచ్చిన దాంట్లో తప్పుడు ప్రచారం ఇస్తున్నారని దమ్మున్నపేట గ్రామస్తుల మనోభావాలు దెబ్బతీస్తున్నారని, వాట్సాప్ లో ప్రచారం చేసిన వారిపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.



# ఎమ్మెల్యే కడియంను విమర్శించే ముందు నోరు అదుపులో పెట్టుకో ఖబర్దార్ రాజయ్య

**-గ్రంథాలయ చైర్మన్ రాంబాబు**

**రఘునాథపల్లి, మే 13 ( ప్రజాజ్యోతి):** స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పై విమర్శలు చేసే ముందు రాజయ్య నోరు అదుపులో పెట్టుకోవాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి లు హెచ్చరించారు.మంగళవారం మండలంలోని కన్నాయపల్లి గ్రామాన్ని జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి,పార్టీ నాయకులతో కలిసి సందర్శించ డం జరిగింది.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.నిన్న కన్నయపల్లి గ్రామానికి రాజయ్య వచ్చి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారు లను అయోమయానికి గురి చేసే విధంగా మాట్లాడటం సరియైన విధానం కాదన్నారు.ఎమ్మెల్యే కడియం శ్రీహరి కన్నయపల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతుంటే ఓర్వలేని రాజయ్య అవాకులు చివాకులు పేల్చడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో అభివృద్ధి అంటే ఏంటో మహిళలను అడుగుతే ఇందిరమ్మ ఇల్లు ఎంతవరకు వచ్చాయని తెలుస్తుంది,కడియం చేస్తున్న అంతేగాని అభివృద్ధిని ఓర్వలేక మీ నాయకులను వెంటవేసుకొని తిరగడం సిగ్గుచేటన్నారు.గత 15 సంవత్సరాలలో నువ్వు చేసిన అభివృద్ధి ఏందో చూపెట్టాలని, లేదంటే కడియం శ్రీహరిని మాటిమాటికి గణపురం బొడ్రాయి వద్దకు రమ్మని అంటున్నావు కదా, కడియం శ్రీహరితో అవసరం లేదు నీకు దమ్ముంటే ఇదే కన్నాయ పల్లికి బొడ్రాయి దగ్గరికి రా చర్చల పెడదాం అంటూ వారు రాజయ్య కు సవాల్ విసిరారు.నీ లెక్క కమిషన్లు తీసుకుని వ్యక్తులు ఇక్కడ ఎవరూ లేరన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గానికి 800 కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తుంటే కళ్ళు ఉండి కబోదిలా మాట్లాడుతున్న రాజయ్య ఇకనైనా నీ నోరు అదుపులో పెట్టుకో, లేకుంటే ఊర్లలో ఎక్కడ కూడా నిన్ను తిరగనివ్వం ఖబర్దార్ అంటూ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్,మాజీ జెడ్పిటిసి బొల్లం అజయ్, జిల్లా నాయకులు గాదె మహేందర్ రెడ్డి, నామల బుచ్చ య్య,లోనే శ్రవణ్ కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు అశోక్, ఉపేందర్,మాజీ ఎంపీటీసీ రచ్చ సోమనాథ్,మధుమోహన్,కొలిపాకమల్లేష్,సురేష్,శివ ప్రసాద్,గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.



# హెచ్ఐవి పై సమీక్ష నిర్వహించిన డిఎం అండ్ హెచ్ఓ



**వరంగల్ సిటీ, మే13 (ప్రజాజ్యోతి):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు ఆధ్వర్యంలో మంగళవారం వైద్య శాఖ కార్యాలయంలో హెచ్ఐవి ఎయిడ్స్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ హెచ్ఐవితో జీవిస్తున్నవారికి మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. జిల్లా హెచ్ఐవి/ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో వరంగల్, హనుమకొండ, జనగాం జిల్లా లోని ఐసిటిసి, పిపిటిసి, ఎఆర్టి, డిఎస్ ఆర్ సి మరియు టిఐఎన్జీవోస్ ద్వారా గత సంవత్సరంలో చేసిన హెచ్ఐవి పరీక్షలు, కనుగొనబడ్డ హెచ్ఐవి పాజిటివ్ కేసులు యొక్క అంశాలను చర్చించారు. 114 శాతం సాధించిన వరంగల్ జిల్లా కౌన్సిలర్స్, స్వచ్ఛంద సంస్థలను అభినందనలు తెలియజేయడం జరిగింది. సరైన అవగాహన తోటే హెచ్ఐవి ని నిర్మూలించగలమని పేర్కొంటూ ప్రతి ఒక్క ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కూడా హెచ్ఐవి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. హెచ్ఐవి తో జీవిస్తున్న ప్రతిఒక్కరు ఏఆర్టి మందులు తప్పనిసరిగా వాడే విధంగా చూడాలని స్వచ్ఛంద సంస్థలు బాధ్యతతో పనిచేయాలని ఆదేశించడమైనది. ఈ సమావేశం లో వరంగల్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డా. ఆచార్య, హనుమకొండ డిటిసి ఓ డా. హిమబిందు, ఏ ఆర్ టి సీనియర్ మెడికల్ ఆఫీసర్ డా. సూర్య ప్రకాష్, ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ స్వప్న మాధురి, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఐసీటీసీ సూపర్వైజర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస్ పథకాన్ని సిబిల్ స్కోర్ లేకుండా అమలు చేయాలి

**-బిజెపి మండల పార్టీ అధ్యక్షులు -ఊర నవీన్ రావు**



**గణపురం ప్రజాజ్యోతి మే 14:** గణపురం మండలం చెల్పూర్ లో స్థానిక నాయకులతో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఊర నవీన్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భముగా నవీన్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాసం కింద రుణాలు ఇచ్చి స్వంతంగా ఉపాధి పొందడం కొరకు 50 వేల నుండి 4 లక్షల రూపాయల వరకు ఇస్తామని చెప్పిందని అన్నారు. దీంతో ఎంతో ఆశగా నిరుద్యోగ యువత చాలా మంది పథకానికి దరఖాస్తు చేసుకున్నారని అన్నారు. కాని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు సిబిల్ స్కోర్ ఉన్నవాళ్లకు మాత్రమే రుణాలు ఇస్తామని చెప్పడం చాలా సిగ్గుచేటని అన్నారు. రోజు వారి కూలి పనులు చేసుకునే వారికి సిబిల్ స్కోర్ ఏవిధంగా ఉంటుందని ప్రశ్నించారు. గతంలో ఎటువంటి రుణాలు పొందని నిజమైన లబ్ధిదారులకు నష్టం జరిగే అవకాశం ఉందని కావున వెంటనే ప్రభుత్వం సిబిల్ స్కోర్ నిబంధనను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజీవ్ యువ వికాసం కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి సిబిల్ స్కోరుతో సంబంధం లేకుండా ప్రభుత్వం రుణాలు మంజూరు చేయాలని తెలిపారు.

# అధికార యంత్రాంగం తక్షణమే స్పందించాలి

**-ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుండి కాపాడాలి -అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి**

**-ప్రభుత్వ భూమిలో దళితులకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలి**

**-అధికార పార్టీ నాయకుల ఒత్తిడికి తలొగ్గి తే ఆందోళన ఉధృతం చేస్తాం**

**-గణపురం తాసిల్దార్ కార్యాలయం ముందు దళిత కుటుంబాల నిరసన**




**గణపురం ప్రజాజ్యోతి మే 14 :** జిల్లా అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి చెల్పూర్ పెద్దాపూర్ మెయిన్ రోడ్డును ఆనుకొని ఉన్న ఎంతో విలువైన ప్రభుత్వ భూమిని రక్షించి దళిత కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని మంగళవారం గణపురం తాసిల్దార్ కార్యాలయం ముందు దళిత కుటుంబాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. సంబంధిత భూమి కబ్జాపై కలెక్టర్ తహసీల్దార్ లకు ఫిర్యాదు చేయగా సోమవారం రెవిన్యూ అధికారులు ఆ భూమిలో నిర్మాణాలను తొలగించే క్రమంలో కొందరు అధికార పార్టీ నాయకులు అడ్డుకున్నారని అందువల్లే అధికారులు వెనుకడుగు వేశారని నిరసన వ్యక్తం చేశారు. అక్రమంగా నిర్మాణం చేపట్టిన ఇండ్లను తొలగించే క్రమంలో ఎవరు అడ్డుపడ్డారు ఎందుకు నిలిపివేశారో చెప్పాలని డిమాండ్ చేశారు.గత నెల 21 న కలెక్టర్ ఆర్డీఓ ఎమ్మార్వో ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శి కి, ఫిర్యాదు చేశామని ఎలాంటి పర్మిషన్ లేకుండా ప్రభుత్వ భూమిలో కొంతమంది అధికార పార్టీ నాయకుల అండదండలతో ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తూ నిరుపేదలైన దళిత కుటుంబాల పొట్ట కొడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ భూములను కాపాడి నిరుపేద ప్రజలకు పంచాలని, చెల్పూర్ దళిత కుటుంబాలు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, ఇచ్చిన వినతి పత్రాన్ని పక్క దారి పట్టించిన కొంతమంది అధికారులు ప్రభుత్వం భూమిని కాపాడవలసిన వారే చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని దళిత కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇందులో అధికారులకు కూడా వాటా ఉందా అని ప్రశ్నించారు. మా తాతలు తండ్రుల నుండి మాధవరావు పల్లి సమీపంలోని భూమిలో గతం నుండి సాగు చేసుకునే వారమని సంవత్సరం క్రితం 140 కుటుంబాలు మాధవరావుపల్లి పక్కన ఉన్న ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకుంటే రెవెన్యూ గ్రామపంచాయతీ అధికారులు వచ్చి తొలగించారని కానీ చెల్పూర్ పెద్దాపూర్ మెయిన్ రోడ్డును ఆనుకొని ఉన్న భూమిని కొంతమంది అధికార పార్టీ నాయకులు అధికారులు కుమ్మక్కై ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే పట్టించుకునే నాధుడే లేరా అని, దళిత కుటుంబాలు తమ ఆవేదన వ్యక్తం చేశారు. కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమిలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించి దళిత కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వ భూమిలో నిర్మాణాలను వెంటనే తొలగించి కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని లేనట్లయితే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని అన్నారు. అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.

# రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి: ఎంపీడీవో గుండె బాబు

**చిన్న,సన్న కారు రైతులకు ఈ పథకం గొప్ప అవకాశం..!**

**ఉపాధి హామీ కూలీలతో పండ్ల తోటల పెంపకం**



**కమలాపూర్ మే 13 ప్రజా జ్యోతి న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా రైతులు వ్యక్తిగత వ్యవసాయ పనులకు చిన్న, సన్నకారు రైతులు పంట పొలాల వద్ద అనేక రకాల తోటలను ఉపాధి హామీ పథకంలో భాగంగా పెంపు చేసుకోవచ్చని కమలాపూర్ ఎంపీడీవో గుండె బాబు పిలుపునిచ్చారు. మంగళవారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ అవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మామిడి, జామ, దానిమ్మ, అల్ల నేరేడు, సపోటా, కొబ్బరి, మరెన్నో తోటలను పెట్టుకునేందుకు ఈనెల 20 వరకు అవకాశం ఇస్తున్నట్లు తెలిపారు. పట్టేదారు పాస్ పుస్తకం ఆధార్ కార్డు ఇతర జిరాక్స్ తో గ్రామపంచాయతీ, ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. నీటి నిర్వహణ, ఉపాధి హామీ కూలీల ఖర్చులు, ఎరువుల నిర్వహణ ఖర్చులు ప్రభుత్వం నుండి అందిస్తామన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు చేపడతాం..!

**-జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్**

**-ఫర్టిలైజర్స్ డీలర్లతో సమీక్ష సమావేశం..!**

**-హాజరైన సహాయ వ్యవసాయ సంచాలకులు కమలాకర్**





**కమలాపూర్ మే 13 ప్రజా జ్యోతి న్యూస్:** వచ్చే వర్షాకాలంలో రైతులకు ఇచ్చే విత్తనాలలో, ఎరువుల్లో, పురుగు మందుల్లో కల్తీ అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్ హెచ్చరించారు. మంగళవారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ ఫర్టిలైజర్స్ డీలర్లకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్ మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పిచికారి మందులు అందించి రైతును రాజులు చేయాలన్నారు. నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువుల అమ్మకాలు జరిపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎరువుల చట్టాలు, పురుగుమందుల చట్టాలు, విత్తనాల చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ శాఖ సంచాలకులు కమలాకర్, కమలాపూర్ వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్వాసనతో.. ప్రజల ఇక్కట్లు అధికారుల పట్టించే

**బస్టాండ్ ప్రాంతమంతా దుర్వాసనే..!దోమలతో చస్తూ్తంకుతున్నం..!**

**చిరు వ్యాపారి పులి సమ్మయ్య ఆవేదన..!**





**కమలాపూర్ మే 13 ప్రజా జ్యోతి న్యూస్..!**గ్రామపంచాయతీ అధికారుల నిర్లక్ష్యంతో మురికి కాలువల్లో దుర్వాసన వెదజల్లి, అటు దోమలతో, ఇటు దుర్వాసనతో చస్తూ బతుకుతున్నామని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్న ఘటన హన్మకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో మంగళవారం స్థానిక బస్టాండ్ వద్ద చోటుచేసుకుంది. చిరు వ్యాపారి పులి సమ్మయ్య తెలిపిన వివరాల ప్రకారం.. గత రెండు నెలలుగా మురికి కాలువలు శుభ్రం చేయకపోవడంతో దుర్వాసన వస్తుందని దుర్వాసనతో బ్రతకలేక బ్రతుకుతున్నామని ఆవేదన చెందారు. గ్రామపంచాయతీ అధికారులకు తెలిపితే కనీసం పట్టించుకోవడంలేదని రోగాల బారిన పడి ఆగమైపోతామేమోనని ఆవేదన చెందారు. కూతవేటు దూరంలో ప్రభుత్వ ఆసుపత్రి ఉందని ఆసుపత్రి ఆవరణలోనే ఇలాంటి పరిస్థితి ఉంటే ఊర్లో పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. కమలాపూర్ ప్రత్యేక అధికారి, కమలాపూర్ కార్యదర్శి వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

# వరద నష్టం పనులపై టెండర్ కాల్ చేయండి

- త్వరితగతిన పనులు పూర్తి చేయాలి
- రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- మరిపెడలో కాసేపు సేదతీరిన ఉపముఖ్యమంత్రి
- ఘన స్వాగతం పలికిన విప్ రాంచంద్రునాయక్



**మరిపెడ,మే13(ప్రజాజ్యోతి):**గతేడాది వచ్చిన వరదల్లో ధ్వంసమైన వాటికి సంబంధించిన మరమ్మతు పనులకు టెండర్లు కాల్ చేయాలని, త్వరితగతిన పనులు పూర్తి అయ్యేలా చూడాలని రాష్ట్ర డిప్యూటీ సీఎం,ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సూచించారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరైయ్యేందుకు వెళ్తూ 'భట్టి' మరిపెడ మండలంలోని అతిథిగృహంలో కాసేపు సేదతీరారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా.జాటోతు రాంచంద్రునాయక్ డిప్యూటీ సీఎంను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం నియోజకవర్గంలో గతేడాది వరద భీభత్సం వల్ల కలిగిన నష్టాన్ని విప్ రాంచంద్రునాయక్ వివరించగా ఆయన సానుకూలంగా స్పందించారు. వెంటనే ధ్వంసమైన రోడ్లు, చెరువులు,చెక్ డ్యాములు మరమ్మతులకు టెండర్లు కాల్ చేయాలని సూచించారు.ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా మరమ్మతు పనులు అధికారులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఉపముఖ్యమంత్రికి స్వాగతం పలికేందుకు పార్టీ శ్రేణులు భారీగా తరలి వచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి,పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్,జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవినాయక్,మూడు మండలాల ఇంచార్జీ కాలం రవీందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్,నాయకులు షేక్ అఫ్జల్, వీసారపు శ్రీపాల్ రెడ్డి,బోర గంగయ్య, గండి వీరభద్రం,కొండం దశరథం, గుండగాని వెంకన్న,రవికాంత్,యాకుబ్ పాషా,వల్లపు కొండయ్య, లింగయ్య, సోమ చంద్రయ్య,జాటోతు సురేష్, వాంకుడోత్ రవి తదితరులు పాల్గొన్నారు.

## పసికందును కాపాడిన ప్రభుత్వ వైద్యులు..!

**తొమ్మిది రోజుల బాబు సేఫ్..!**

**ఊపిరితిత్తుల్లోకి సబ్బు నీరు వెళ్లిన వైనం..!**

**వైద్యులకు కృతజ్ఞతలు తెలిపిన తల్లిదండ్రులు**

**కమలాపూర్ మే 13 ప్రజా జ్యోతి న్యూస్**



ప్రాణాపాయ స్థితిలో ఉన్న 9 రోజుల పసికందును కాపాడి ప్రభుత్వ వైద్యులు శభాష్ అనిపించు కున్న ఘటన హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. కమలాపూర్ గ్రామానికి చెందిన రాపల్లి సంధ్యారాణి తొమ్మిది రోజుల క్రితం హుజురాబాద్ ఏరియా ఆసుపత్రిలో పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. అయితే మంగళవారం ఉదయం బాబుకు స్నానం చేయిస్తుండగా సబ్బు నీరు ముక్కు నుండి ఊపిరితిత్తుల్లోకి చేరుకోవడంతో పసికందు ఊపిరి తీసుకోవడంలో సమస్య ఏర్పడింది. గమనించిన తల్లిదండ్రులు వెంటనే కమలాపూర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అందుబాటులో ఉన్న వైద్యులు డాక్టర్ వరుణ్ వైద్య సిబ్బంది ఆస్పిరేషన్ పద్ధతి ద్వారా ఊపిరితిత్తుల్లోకి వెళ్లిన సబ్బు నీటిని బయటకి తీయడంతో బాబు సురక్షితంగా ఉన్నాడని వైద్య వర్గాలు చెప్పాయి. కొద్ది సమయం లేట్ అయితే బాబు పరిస్థితి విషమంగా ఉండేదని వైద్యులు చెప్పారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నరేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందిస్తామని పేదలకు మెరుగైన వైద్యాన్ని అందించేందుకే తామున్నామన్నారు. పసికందును కాపాడిన వైద్యులకు వైద్య సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పసికందు తల్లిదండ్రులు ఆసుపత్రి వర్గాలకు కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ ప్రజా సంక్షేమం ఆగదు

**-ప్రజా సంక్షేమానికే కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట.**

**-36 గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు 11 లక్షల 88వేల 500 రూపాయలు సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ.**

**-పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశశ్విని రేడ్డి.**

**రాయపర్తి మే 13 ప్రజా జ్యోతిః**



రాయపర్తి మండలంలోని 36 గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీ.ఎం.ఆర్ ఆఫ్ పథకం కింద మంజూరైన చెక్కులను మంగళవారం పంపిణీ చేసిన పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశశ్విని, ఝాన్సీ రెడ్డి.పాలకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వివిధ అనారోగ్య కారణాలతో మెరుగైన చికిత్స కోసం ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న రాయపర్తి మండలంలోని ???? గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ పథకం కింద మంజూరైనా ????,????,?????? రూ,, చెక్కులను మంగళవారం పంపిణీ చేసినారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అనీ అన్నారు,రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఉన్న సంక్షేమం ఆగదు అని, గడిచిన పది సంవత్సరాల లో బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాలను సర్వనాశనం చేసిందని, ఇప్పుడిప్పుడే రాష్ట్రం విధ్వంసం నుండి వికాసం వైపు పయనిస్తుందని తెలిపారు,ప్రజా ప్రభుత్వం ఏర్పడిన స్వల్ప కాలంలోనే అనేక సంక్షేమ అభివృద్ధి పనులను ప్రారంభించిందని,పార్టీ నాయకులు ప్రభుత్వ అమలు చేసే కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోఎమ్మెల్యే వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్యా నాయక్ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రెడ్డి సోమేశ్వర స్వామి దేవస్థానం డైరెక్టర్ మహేందర్ రెడ్డి,మండల ముఖ్య నాయకులు,లబ్ధిదారులు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే బీసీ రెసిడెన్షియల్ లో ఇంటర్ ప్రవేశాల దరఖాస్తు గడువు పెంపు

**జనగామ (కొడకండ్ల) మే 13 (ప్రజాజ్యోతి) :**



మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీలో 2025 - 2026 సంవత్సరానికి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలలో దరఖాస్తు గడువును ఈ నెల 17 వరకు పొడగించినట్లు మహాత్మ జ్యోతిబాపూలే బిసి గురుకుల పాఠశాల మొండ్రాయి ప్రిన్సిపల్ ఏ. స్నేహలత తెలిపారు. %షఇఇ.ఎయజ్ఎషతీవఱం.ద్రశీఇ.ఱఅ% వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పదవ తరగతి ద్వారా వచ్చిన మార్కుల ఆధారంగా ఎంపిక జరుగుతుందని, ఎలాంటి ప్రవేశ పరీక్ష ఉండదని ప్రిన్సిపాల్ ఏ. స్నేహలత తెలిపారు.

# ట్రాక్టర్ బైక్ డి ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు

**తలకు గాయమై తీవ్ర రక్తస్రావం ఒకరి పరిస్థితి విషమం.**

**మరొకరికి రెండు చేతులు విరిగిఆస్పత్రిలో చేరిక.**

**ప్రాణాపాయ స్థితిలో ఉన్న సిద్దును ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని కోరుతున్న కుటుంబ సభ్యులు.**

**రాయపర్తి మే 13 ప్రజా జ్యోతిః**



ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బైక్ ఢీకొన్న సంఘటనలో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు ఒకరి పరిస్థితి విషమం మరొకరిని తొర్రూరు ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించిన కుటుంబ సభ్యులు స్థానికులు.రాయపర్తి మండలం కేంద్రం లోని అంబేద్కర్ కాలనికి చెందిన అయిత సిద్ధా తన మిత్రుని తో కలిసి మంగళవారం తొర్రుర్ పట్టణానికి వెళ్లి తిరిగి రాయపర్తి మండల కేంద్రానికి ద్విచక్ర వాహనం పై తిరిగి వస్తుండగా మొరిపిరాల గ్రామం సమీపంలో ట్రాక్టర్ బైకును డికోనగా బైకు పైన ప్రయాణిస్తున్న సిద్ధా తలకు బలమైన గాయం తగిలి మెదడులో తీవ్ర రక్తం కాగా అతని స్నేహితుడికి రెండు చేతులు విరగడం జరిగింది. కాగా విరిద్దరీని అత్యవసర చికిత్స నిమిత్తం తొర్రుర్ సాయి మల్టిస్పెషా లిటీ హాస్పిటల్ కు తీసుకొని వెళ్లగా సిద్ధా పరిస్థితి విషమించడంతో హుటాహుటిన కుటుంబ సభ్యులు హన్మకొండ లోని శ్రీనివాస పినకిల్ ఆసుపత్రికి తరలించగా హాస్పిటల్ లో ఎమర్జెన్సీ విభాగంలో చికిత్స పొందుతున్నాడు. కాగా ఇప్పటికే హాస్పిటల్ లో రెండు లక్షల రూపాయల వరకు హాస్పిటల్ లో ఖర్చు కావడం జరిగింది. నిరుపేదలైన సిద్ధా కుటుంబ సభ్యులు హాస్పిటల్ లో బిల్లు కట్టలేని పరిస్థితి లో చావు బ్రతుకు మధ్యలో కొట్టు మిట్టడుతున్న పేద కుటుంబానికి చెందిన సిద్ధా కు మెరుగైన ఆరోగ్యం కోసం మీకు తోచిన రీతిలో సహాయ సహకారాలు అందించగలరు స్థానికులు కుటుంబ సభ్యులు కోరుతున్నారు.గూగుల్ పే ఫోన్ పే నెంబరు ఐత అనిల్ 9704294129కు ఆర్థిక సహాయం చేసి చావు బతుకుల మధ్య ఉన్న సిద్ధునుప్రాణ బిక్ష పెట్టాలని కోరుతున్నారు.

# హనుమాన్ దీక్షాపరులకు అన్నప్రసాద వితరణ

**నిత్య కూరగాయల దాతగా వ్యవహరిస్తున్న కొత్త జయపాల్ రెడ్డి స్వేత దంపతులు**

**కరీంనగర్ బ్యూరో, మే 13, (ప్రజాజ్యోతి):**



కరీంనగర్ లోని విద్యానగర్ బాల భక్తాంజనేయ ఆలయంలో హనుమాన్ దీక్షపరులు ప్రత్యేక పూజలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా అర్బన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ డి సంపత్ ఆధ్వర్యంలో దీక్షాపరులకు ప్రతిరోజూ బిక్ష కార్యక్రమం చేపడుతున్నారు.మంగళవారం జగన్ మోహన్ రావు,సంద్యారాణి, రాధిక నేరజ శ్రీనివాస్ రావు,జలజరాణి, ఆర్విక్ లు అన్నదాతలుగా వ్యవహరించారు. ప్రతిరోజూ కొత్త జయపాల్ రెడ్డి,శ్వేతరెడ్డి, రిత్విక రెడ్డి కూరగాయల దాతగా వ్యవహరిస్తున్నారని.. డి సంపత్ అన్నారు. దాతలు, వారి కుటుంబ సభ్యులపై స్వామివారి ఆశీస్సులు ఎల్లవేలలా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం స్వామికి నైవేద్యం చేసి.. హనుమాన్ స్వాములకు అన్నప్రసాద వితరణ చేపట్టారు.ఈ కార్యక్రమంలో జాతర కొండ శ్రీనివాస్, సంద అశోక్, శ్రీరామోజీ శ్రీధర్, ప్రవీణ్, అన్నం శ్రీనివాస్, పెద్ది గట్టయ్య, పాల్గొన్నారు.